WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 259 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 18 సెప్టెంబర్ 2025 | వెల : 2-00



## మార్పు అవసరమే.. అసాధ్యమేమీ కాదు..

- రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన జరగాలి
- మార్పు జరుగుతుందన్న నమ్మకం ఉంది
- 'ప్యూ' సర్వేలో భారతీయుల మనోగతం
- 2025 జనవరి 8 - ఏప్రిల్ 26 మధ్య 'ప్యూ' సర్వే
- సర్వే కోసం 28,333 మంది అభిప్రాయాలు

2



అమరావతి అసైన్డ్ రైతులకు

## శుభవార్త

- ల్యాండ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో ఆ పదం తొలగింపు
- ఇకపై పట్టా భూమిగా పేర్కొనాలని ప్రభుత్వ ఉత్తర్వులు
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో తొలగిన కష్టాలు

2

తుళ్లూరు, స్వర్ణసాగరం

రాజధాని అమరావతికి భూమిలిచ్చిన రైతులకు భారీ ఊరట లభించింది. ల్యాండ్ పూలింగ్ విధానంలో సీఆర్డీఏకు భూములిచ్చిన రైతులు, భూ యజమానుల 'అసైన్డ్' కష్టాలు తొలగిపోయాయి. అసైన్డ్ భూములను రాజధానికి ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్ల ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో 'అసైన్డ్' అని ఉంటుంది. దీనివల్ల తమ భూములకు సరైన ధర రావడం లేదని, తక్కువ రేట్లకు విక్రయించుకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. దీనిపై ఎప్పటి నుంచో రైతులు తమ ఆవేదనను - మిగతా2లో

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- 6 ఆర్డినెన్స్‌ల స్థానంలో బిల్లులు
- 20కి పైగా అంశాలపై చర్చకు తెదేపా ప్రతిపాదన?
- శాసనసభకు దూరంగా వైకాపా
- మండలికి హాజరవ్వాలని నిర్ణయం
- బిల్లులపై చర్చించేందుకు నేడు మంత్రిమండలి భేటీ




అమరావతి, స్వర్ణసాగరం

అసెంబ్లీ సమావేశాలు గురువారం ప్రారంభం కానున్నాయి. వారం లేదా పది రోజులు సమావేశాలను నిర్వహించే అవకాశం ఉంది. ఇటీవలే సూపర్‌సిక్స్- సూపర్‌హిట్ సంబరాన్ని నిర్వహించిన ఉత్సాహంతో సమావేశాలకు కూటమి సన్నద్ధమవుతుండగా.. వైకాపా మాత్రం గతంలో లాగే తమ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే సభకు హాజరు కావాలన్న వైఖరితో ఉంది.

**ఆర్డినెన్సుల స్థానంలో బిల్లులు**

ఆరు ఆర్డినెన్స్‌ల స్థానంలో బిల్లులను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. పంచాయతీరాజ్ సవరణ, మున్సిపల్ చట్టాల సవరణ, ఏపీ మోటారు వాహనాల పన్నులు, ఎస్సీ వర్గీకరణ సహా ది ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ది బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎట్ ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్-2025 స్థానంలో బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే - మిగతా3లో




## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

- బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు
- ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు
- ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్

## పేదలు, మధ్యతరగతి మేలు కోసం జీఎస్టీ 2.0

- ఆత్మనిర్భర్ భారత్‌కు ఇదో పెద్ద ఊతం
- నవరాత్రుల నుంచి ప్రజలకు పన్నుల ఉపశమనం
- విశాఖలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



వివరాలు 2లో..

## బలపడుతున్న రూపాయి

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం
- రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలు నమోదు
- అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది.

2




# డబుల్ ఇంజన్ సర్కారు.. డబుల్ డిజిట్ గ్రోత్

- పరిశ్రమల అభివృద్ధికి ఇదే సరైన సమయం
- దేశాన్ని పటిష్ఠ నాయకత్వం నడిపిస్తోంది
- జీసీసీలకు ప్రపంచ కేంద్రంగా భారత్
- ఏపీలో పరిశ్రమలకు సత్వర అనుమతులు
- లాజిస్టిక్ సౌకర్యాల పెంపుపై ప్రత్యేక ఫోకస్
- ఆగస్టుకల్లా భోగాపురం విమానాశ్రయం రెడీ
- గంటలో గమ్యం చేరేలా విమానాశ్రయాలు
- సీఐఐ జీసీసీ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌లో సీఎం
- జీసీసీలు అంటే గుర్తొచ్చేది భారతీయులే
- అవి బ్యాక్ ఆఫీసులు కాదు.. ఫ్యూచర్‌రెడీ సెక్టార్
- వీటి అభివృద్ధికి ఏపీ అనుకూలం: నిర్మల




విశాఖపట్నం, స్వర్ణసాగరం

దేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సరైన నాయకత్వం దేశాన్ని నడిపిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం వల్ల డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధ్యమైందని చెప్పారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు భారత్ ప్రపంచ కేంద్రంగా మారుతోందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నేతృత్వంలో విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో బుధవారం నిర్వహించిన జీసీసీ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ప్రధాని మోదీ దేశానికి గొప్ప ఆస్తి అని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులను గుర్తించడమే కాకుండా గౌరవిస్తున్నారని అన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ సాధించే వారిలో ప్రపంచంలో భారతీయులే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో భారతదేశం ఆర్థికంగా మొదటి స్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీకి ప్రధాన ఆర్థిక వనరుగా వేయి కి.మీ. కోస్తా తీరం ఉందన్నారు. రాష్ట్ర విభజన తరువాత వచ్చిన ఇబ్బందులను అధిగమించినా, గత వైసీపీ ప్రభుత్వం వల్ల రాష్ట్రం చాలా అవకాశాలను - మిగతా3లో



మరింత ఉత్సాహంతో

## పనిచేస్తా..

- 'జనశక్తి'కి కృతజ్ఞతలు: ప్రధాని మోదీ
- 'వికసిత్ భారత్' కలను సాకారం చేసే దిశగా మరింత ఉత్సాహం, అంకితభావంతో పనిచేయాలి
- మెరుగైన భారత నిర్మాణం కోసం మనమంతా కలిసి చేస్తున్న పనులకు దీవెనగా భావిస్తున్నాను
- మరోవైపు.. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు
- దేశవాసుల్లో అంతర్లీనంగా ఉన్న ఈ మంచితనమే సమాజాన్ని నిలబెడుతోంది.

2

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అక్టోబరు 1 నుంచి రైల్వే కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ

తక్కువ ఖర్చులో సుదూరం ప్రయాణించడానికి రైలు ప్రయాణమే ఉత్తమమైన మార్గం. కొన్ని ప్రాంతాల్లో కేవలం రైలు ప్రయాణాలపైనే ఆధారపడతారు. ఎందుకంటే ఈ ప్రయాణంలో ఎలాంటి అలసట ఉండదు. అంతేకాకుండా చార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎంత దూరమైనా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే రైలు ప్రయాణం చేసే సమయంలో రైల్వే బోర్డ్ విధించే నిబంధనలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఎన్నో రకాల నియమాలను రైల్వే బోర్డ్ ప్రవేశపెట్టింది. ముఖ్యంగా టికెట్ల బుకింగ్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను తీసుకొస్తుంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవి అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సాధారణంగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకోవడానికి మూడు నెలల ముందే సెర్చ్ చేస్తూ ఉండాలి. ఈ సమయంలో ఏ ట్రైన్ అవైలబుల్ ఉందో దానిని సెలెక్ట్ చేసుకుని బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి, ముంబై, ఢిల్లీ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు



నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రూట్లో ఎప్పుడూ టికెట్ల డిమాండ్ ఉంటుంది. ఆయా రూట్లో రిజర్వేషన్ టికెట్స్ రిలీజ్ చేసిన వెంటనే బుకింగ్ అయిపోతాయి. అయితే కొందరు అక్రమార్కులు కొన్ని సాఫ్ట్వేర్ల ద్వారా ఈ టికెట్లను బుక్ చేసి బ్లాక్ లో అమ్ముకుంటున్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు వీటిని దక్కించుకునే అవకాశం లేకుండా పోయింది.అయితే ఈ సమస్యను గుర్తించిన రైల్వే బోర్డ్ తాజాగా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఎవరైతే రైల్వే టికెట్ బుక్ చేసుకుంటారో.. వారి ఆధార్ అతెంటికేషన్ తప్పనిసరిగా చేసింది. అంటే ప్రయాణికులు ఎవరైనా ఎఖీఉఅ ద్వారా టికెట్ బుక్ చేసుకోవాలని అనుకుంటే తమ ఆధార్ను వెరిఫై చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన ఇప్పటివరకు తత్కాల్ టికెట్లకు ఉంది. ఇప్పుడు కొత్తగా రిజర్వేషన్ టికెట్లకు కూడా వర్తింపజేయనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా సాధారణ ప్రయాణికులు సైతం సొంతంగా టికెట్ బుక్ చేసుకుని అవకాశం ఉంటుంది. ఈ నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది.ఉదాహరణకు తిరుపతికి వెళ్లాలని అనుకునే వారు 60 రోజుల ముందే టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే.. తమ ఆధార్ ను తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కొందరు ట్రావెల్స్ ఏజెన్సీలు టికెట్లను పక్కదారి పట్టించే అవకాశం ఉండదు.

# అటెండన్స్ పక్కా చేసిన సీబీఎస్ఈ

న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అర్హత నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ ప్రకటన వెలువరించింది. కఠినమైన విద్యా పనితీరు, కనీస అటెండెన్స్ లేకుండా ఏ విద్యార్థి పరీక్షలు రాయడానికి వీలులేదంటూ స్పష్టం చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ఈ మేరకు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. జాతీయ విద్యా విధానం 2020కి జవాబుదారీతనం, క్రమశిక్షణ, సరైన అమలును నిర్ధారించడానికి వీటిని జారీ చేసింది. రెగ్యులర్ తరగతులకు హాజరు కాకుండా నమోదు చేసుకునే డమ్మీ విద్యార్థులు, తగిన సౌకర్యాలు లేకుండా అనుమతి లేని సబ్జెక్టులను అందించే పాఠశాలలు, ఇంటర్నల్ అసెస్మెంట్కు హాజరుకాని విద్యార్థుల కోసం వీటిని తీసుకువచ్చినట్లు బోర్డు పేర్కొంది.

బోర్డు నూతన మార్గదర్శకాలు ఇవే..

సీబీఎస్ఈ అధికారికంగా పదవ తరగతి, పన్నెండో తరగతిని రెండేళ్ల ప్రోగ్రామ్లుగా పరిగణిస్తున్నట్లు ప్రకటించింది. అంటే తొమ్మిదవ తరగతి, పదో తరగతి కలిసి 10వ తరగతి పరీక్షకు పూర్తి కోర్సుగా ఏర్పడతాయి. అలాగే 11వ తరగతి, పన్నెండో తరగతి కలిసి 12వ తరగతి పరీక్షకు పునాదిగా నిలుస్తాయి. బోర్డు తరగతుల్లో తీసుకున్న ఏదైనా సబ్జెక్టు వరుసగా రెండు సంవత్సరాలు చదివి ఉండాలి.

ఆలస్యంగా చేరడం లేదా ఫౌండేషన్ తరగతులను దాటవేసే విద్యార్థులు బోర్డు పరీక్షలకు అనర్హులు. బోర్డు పరీక్షలకు అర్హత సాధించాలంటే విద్యార్థుల కనీస హాజరు 75 శాతం కలిగి ఉండాలి. ఈ మేరకు పాఠశాలలు రోజువారీ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది.

వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు, జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వంటి తీవ్రమైన పరిస్థితులలో మాత్రమే 25 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. అయితే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉండాలి.హాజరు తక్కువగా ఉండి,




సరైన కారణాలు లేని విద్యార్థులు రెగ్యులర్ అభ్యర్థులుగా నమోదు చేసుకున్నారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా అనర్హులుగా గుర్తిస్తారు. ఔఇఖ-2020 ప్రకారం అంతర్గత మూల్యాంకనాలు ఇకపై ఐచ్ఛిక యాడ్-ఆన్ కాదు. ఇంటర్నర్ అసెస్మెంట్ (అంతర్గత మూల్యాంకనం) రెండు సంవత్సరాల పాటు నిర్వహించబ డుతుంది. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాని విద్యార్థులు ఈ మూల్యాంకనాలను కోల్పోవల్సి ఉంటుంది.

అంతర్గత మూల్యాంకన రికార్డులు లేకుండా, సీబీఎస్ఈ ఫలితాలను ప్రకటించదు. అటువంటి విద్యార్థులు థియరీ పరీక్షలకు హాజరైనప్పటికీ 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచబడతారు.

పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరి ఐదు సబ్జెక్టులకు అదనంగా మరో రెండు సబ్జెక్టులను ఎంచుకోవచ్చు. పన్నెండో తరగతి విద్యార్థులు ఒక అదనపు సబ్జెక్టును మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రెండేళ్ల ప్రోగ్రామ్ అంతటా వీటిని చదవవల్సి ఉంటుంది.

ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ స్కూల్ అధికారిక అనుమతి లేకపోతే విద్యార్థులు ప్రధాన లేదా అదనపు పేపర్ల సబ్జెక్టులను నమోదు చేసుకోవడానికి అనుమతి ఉండదు.

గతంలో అదనపు సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థులు కంపార్ట్మెంట్ లేదా ఎసెన్షియల్ రిపీట్ కేటగిరీలలో ఉంచబడిన వారు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్ష రాయాల్సి ఉంటుంది.

నిర్దేశించిన రెండేళ్ల అధ్యయనం, హాజరు నిబంధనలను పాటించని విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా అదనపు సబ్జెక్టులను ఎంచుకోవడానికి అనర్హులు.

రెండేళ్ల తరగతి గది అభ్యాసం, తప్పనిసరి హాజరు, నిరంతర అంతర్గత మూల్యాంకనంతో అనుసంధానించడానికి సీబీఎస్ఈ 360-డిగ్రీల విధానాన్ని అమలు చేస్తోంది. ఈ సంస్కరణలు ఔఇఖ-2020కి అనుగుణంగా ఉన్నాయి. ఇది బట్టీ విధానం, పరీక్ష-కేంద్రీకృత అభ్యాసం కంటే సమగ్రమైనది. సంవత్సరం పొడవునా మూల్యాంకనానికి ప్రాధాన్యత ఇస్తుంది.

# "కేవి నాయుడు అనే నేను"



**పెళ్ళకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్16.**

" కె.వి నాయుడు అనే నేను" ( కొచ్చర్ల వెంకటరమణయ్య నాయుడు ) చిల్లకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడుగా రైతులందరికీ రాజకీయాలకు అతీతంగా పరిపూర్ణ సేవలు అందిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నట్లు వెల్లడించారు. చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షుడిగా నూతనంగా పదవి దక్కించుకున్న రావులపాడు గ్రామానికి చెందిన కొచర్ల వెంకట రమణయ్యనాయుడు మంగళవారం నాయుడుపేటలోని శ్రీనివాసకల్యాణ మండపంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా కె.వి నాయుడు మాట్లాడుతూ రైతులకు అయన అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామ న్నారు. కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు దూరంగా, తారతమ్య భేదాలు పాటించకుండా సహకార సంఘంలోని రైతులందరకు పూర్తిస్థాయి సేవలందిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీ రుణాలను నిబంధనలకు లోబడి అన్నదాతల అభివృద్ధి కోసం అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. రైతులు ఎదుర్కొనే కష్టాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతుల అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, రావులపాడు గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన కేవినాయుడుని పలువురు ప్రజా ప్రతినిధులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

స్వర్ణసాగరం, వాకాడు:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అబియాన్ కార్యక్రమం బుధవారం ప్రారంభించినట్లు డాక్టర్ తులసీదాస్ తెలిపారు. మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన చెప్పారు. నెల రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో మహిళలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

ఢిల్లీ

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ అనేది భారతదేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఒక పోర్టబుల్ ఎలక్ట్రానిక్ పరికరం. పేపర్ బ్యాలెట్ విధానానికి ప్రత్యామ్నాయంగా రూపొందించబడిన ఈ వ్యవస్థపై రాజకీయ పార్టీల అభ్యంతరాల సంగతి తెలిసిందే. అయితే అవకతవకలకు ఎలాంటి తావు లేదంటూ ఈవీఎంలను కేంద్ర ఎన్నికల సంఘం సమర్థించుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో.. బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు చేయనుంది. ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు చేయనుంది. ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్ ఉంచనున్నారు. బిహార్ ఎన్నికల నుంచి ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ప్రారంభించనుంది. కాగా, దేశవ్యాప్తంగా పలు లోక్సభ నియోజకవర్గాల్లో లక్షలాది ఓట్లను తొలగించి పరోక్షంగా ఓటుహక్కును అపహరించారన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపణలను ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానే శ్రీకుమార్ ఇటీవల తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. "ఆయన ఆరోపణల మేరకు ఓటు చోరీపై ఏడు రోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలి. లేని పక్షంలో దేశప్రజలకు తక్షణం క్షమా పణ చెప్పాలి" అంటూ డిమాండ్ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ చేపట్టిన ఓటు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అత్యంత పారదర్శకంగా సాగుతోందని సీఈసీ చెప్పారు. దీనిపై కొన్ని విపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయన్నారు. శాశ్వత స్థిరనివాసంలో ఒకటి, వేరే ప్రాంతానికి వలస వెళ్లడం వల్ల మరోటి... ఇలా కొందరికి రెండు ఓటర్ గుర్తింపు కార్డులు ఉండొచ్చు. ఇలాంటి తప్పిదాలను సరిచేసేందుకు పోలింగ్ యంత్రాంగం కృషి చేస్తోందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## బలపడుతున్న రూపాయి

ముంబై

అమెరికా డాలర్తో పోలిస్తే భారత రూపాయి బుధవారం ట్రేడింగ్లో భారీ లాభాలను నమోదు చేసింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్లో సానుకూల వాతావరణం నెలకొంది. దీనికి తోడు అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటంతో, రూపాయి మారకం విలువ రెండు వారాల్లో తొలిసారిగా 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది.మంగళవారం నాటి ట్రేడింగ్లో రూపాయి 7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, ఈరోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టి చూస్తే దేశం మాంద్యం ముంగిట ఉందని ఆయన విశ్లేషించారు.ఈ సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.విశ్లేషకుల అంచనా ప్రకారం, రూపాయికి 88.20 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఒకవేళ రూపాయి 87.90 స్థాయిని దాటి మరింత బలపడితే, 87.50 లేదా 87.20 స్థాయులకు కూడా చేరే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, డాలర్ ఇండెక్స్ 0.11 శాతం పెరిగి 96.73 వద్ద ఉండగా, బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్స్ ట్రేడ్లో 0.20 శాతం తగ్గి బ్యారెల్కు 68.33 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## స్వచ్ఛత హీ సేవ 2025 ప్రారంభించినఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి స్వర్ణసాగరం సెప్టెంబర్ 17

పారిశుధ్య కార్మికులు పనితో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి పురపాల కసంఘము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కార్మికులు అరోగ్యంగా ఉంటేనే పట్టణం సౌభాగ్యంగా ఉంటుం దన్నారు. మునిసిపల్ కార్మికులకు వైద్య పరీక్షలకు కేటాయించి, ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికుల సేవ కారణంగానే పట్టణ పరిధిలో ప్రజ లు ఆరోగ్యంగా ఉంటున్నారని తెలిపారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం బాగుండాలని వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకుని వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలన్నారు. సఫాయి మిత్రులు మరియు వారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్ష లు, పి.పి.ఈ కిట్ల పంపిణీ, భద్రతా శిక్షణ మరియు సంక్షేమ పథకాలపై అవగా హన కల్పించడం జరిగింది. మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి నేతృత్వం లో సఫాయి మిత్ర సురక్ష శిబిరం నిర్వహించబడింది. సుమారు 170 మందికి బి.పి. షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ ఫణికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, టిపిఎస్ సువర్ణ కమార్, హెల్త్ అసిస్టెంట్ చేన్నకేశవులు, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, అర్బన్ ప్రాథ మిక కేంద్రాల వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, మున్సిపల్, సచివా లయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత ప్రజాస్వామ్య మహిళా సంఘం ఎన్నిక

రేణిగుంట స్వర్ణసాగరం సెప్టెంబరు 17

అఖిలభారత ప్రజాస్వామ్య మహిళా సంఘం రేణిగుంట మండల మహాసభ రేణి గుంట జి.యం. వీధిలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఎంపీటీసీ సభ్యు రాలు ఎన్. రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి లక్ష్మి హాజరైన సందర్భంగా ఐద్వా రేణి గుంట మండల నూతన కమిటీ 17 మందితో ఎన్నిక జరిగింది. ఐద్వా రేణిగుంట మండల అధ్యక్షురాలుగా భారతి, ప్రధాన కార్యదర్శిగా కొండ్రెడ్డి ఈశ్వరమ్మను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల వైస్ ప్రెసిడెంట్గా ఎన్. రాజేశ్వరి, లక్ష్మి, జాయింట్ సెక్రటరీగా ఎస్. సత్య శ్రీ, శిరీష, ధరణి, కమిటీ సభ్యులుగా సుప్రజ, శాంతి, నూర్జహాన్, అమ్ములు, కుమారి, పద్మావతి, ఎం.లక్ష్మీ, సులోచన, లక్ష్మి, కో ఆప్షన్ సభ్యురాలుగా ఒక్కరు, మొత్తం 17 మంది ఏకగ్రీ వంగా ఎన్నిక జరిగిందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి లక్ష్మి బుధవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఐద్వా రేణిగుంట మండల అధ్యక్ష కార్యదర్శులు భారతి, కొండ్రెడ్డి ఈశ్వరమ్మ మాట్లాడుతూ రేణిగుంట మండలంలో మహిళలకు ఏ సమస్య వచ్చినా ఐద్వా మహిళ సంఘం కమిటీ వారికి అండగా నిలబడుతుందని, స్త్రీల సమస్య పరిష్కా రం కోసం ప్రభుత్వంతోనూ.. అధికారులతోనూ రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.

# డబుల్ ఇంజన్ సర్కారు.. డబుల్ డిజిట్ గ్రోత్

-మొదటిపేజీ తరువాయి

కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతగల ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు ఎవరైనా ముందుకువస్తే కేవలం రెండు నుంచి మూడు రోజుల్లోనే గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నామని తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**విశాఖకు మెట్రోరైలు ప్రాజెక్టు**

"వచ్చే నెలలోనే విశాఖపట్నానికి గూగుల్ డేటా సెంటర్ వస్తుంది. అదేవిధంగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టులో వచ్చే ఆగస్టు నుంచి కార్యకలాపాలు మొదలవుతాయి. విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టు కూడా వస్తుంది. ఏపీలో విశాఖ బెస్ట్ నగరం. రాష్ట్రంలో ప్రతి 50 కి.మీ.కు ఒక పోర్టు నిర్మిస్తున్నాం. గంట ప్రయాణిస్తే సమీపంలోని నగరానికి చేరుకునేలా ఎక్కడికక్కడే విమానాశ్రయాలు నిర్మించాం.. ఇంకా కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్ కంటే మిన్నగా అమరావతిలో మరో విమానాశ్రయం నిర్మిస్తున్నాం. రహదారులు, రైళ్ల కనెక్టివిటీ కూడా పెంచుతున్నాం. అమరావతికి బుల్లెట్ రైలు తీసుకువచ్చే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. రాష్ట్రంలో లాజిస్టిక్స్ సౌకర్యాల పెంపుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాం. అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నాం. అమరావతి చక్కటి గ్రీన్‌ఫీల్డ్ సిటీగా మారుతుంది. అంతా అక్కడకి వచ్చి సెటిల్ కావాలి. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నాం. ఆధార్ డేటాతో పథకాల పంపిణీకి మైక్రో ప్లానింగ్ చేస్తున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్ సాయంతో 'సంజీవిని' పథకం అమలు చేయబోతున్నాం. ప్రతి పౌరుడి ఆరోగ్య రికార్డ్ ప్రభుత్వం వద్ద ఉంటుంది. రియల్ టైమ్ డేటాతో పరిపాలన సాగుతోంది. వాట్సాప్ ద్వారా 725 సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. 'ఒక కుటుంబం.. ఒక ఉద్యోగం నినాదం' నుంచి 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త'కు మారాం. ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదగాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆలోచనలకు రూపం ఇస్తాం" అని సీఎం చెప్పారు. మహిళలకు భద్రత కల్పించే నగరాల్లో విశాఖపట్నం మొదటి స్థానాన్ని పొందిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు.

**పెట్టుబడులపై ఫ్రాన్స్ బృందంతో సీఎం చర్చలు**

ఫ్రాన్స్‌కు చెందిన ప్రతినిధులతో చంద్రబాబు విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఫ్రాన్స్ కౌన్సిల్ జనరల్ మార్క్‌లేమి బృందంతో పెట్టుబడులపై సీఎం చర్చించారు. ఏపీలో కీలక రంగాలైన ఏరోస్పేస్, రక్షణ, పునరుత్పాదక ఇంధన, పోర్టులు, మారీటైమ్ లాజిస్టిక్స్, ఉన్నత విద్య, కోల్డ్ చెయిన్, లైఫ్-సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ రంగాలతో పాటు స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

**సొంత భూమిలోనూ ఐటీ పార్కులకు అనుమతి**

రాష్ట్ర ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్ రాష్ట్రంలో ఎవరైనా వారి సొంత భూమిలో ఐటీ పార్కు ఏర్పాటు చేయడానికి ముందుకువస్తే ప్రభుత్వం అనుమతులు ఇస్తుందని ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తెలిపారు. జీసీసీ బిజినెస్ సమ్మిట్‌లోని చర్చా కార్యక్రమంలో ఆ యన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ, సొంత భూముల్లో ఐటీ పార్కుల ఏర్పాటును స్వాగతిస్తామన్నారు. కొంత ప్రైవేటు భూమి ఉండి, పక్కన ప్రభుత్వ భూమి కూడా అవసరమైతే దానిని కూడా సమకూరుస్తామన్నారు. జీసీసీలకు అవసరమైన పూర్తి సహకారం ఇస్తామన్నారు. జీసీసీ నిర్వాహకులు మాట్లాడుతూ, ఎయిర్ కార్గో ద్వారా రాష్ట్రంలోకి ఎలక్ట్రానిక్స్‌ను దిగుమతి చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు.

# పేదలు, మధ్యతరగతి మేలు కోసం జీఎస్టీ 2.0

విశాఖపట్నం-మధురవాడ

'ఆత్మనిర్భర్ భారత్‌కు నెక్స్ట్ జెన్ జీఎస్టీ 2.0 ఒక పెద్ద ఊతం. పన్నుల ఉపశమనంతో రూ.2 లక్షల కోట్ల డబ్బు జనం వద్ద ఉంటుంది. ఎన్నో పథకాల ద్వారా అందే ప్రయోజనం కంటే.. మూడు, నాలుగు రెట్ల మేలు ప్రజలకు ఒనగూరుతుంది. జీఎస్టీ స్ఫూర్తిని మనం అందిపుచ్చుకున్నాం. దేశంలో ఇదొక విప్లవం' అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 'నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ రిఫార్మ్స్' పేరుతో విశాఖ మధురవాడ ఏ1 కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన 'ఔట్ రీచ్ ఇంటరాక్షన్' సమావేశంలో ఆమె పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలను ఈ నెల 22 నుంచి అమలు చేస్తున్నామన్నారు. దేవీ నవరాత్రుల ఆరంభం నుంచి ప్రజలకు పన్నుల ఉపశమనం అందుతుందన్నారు. జీఎస్టీ ప్రకటన వచ్చిన వెంటనే.. వినియోగదారులకు పన్ను రిలీఫ్ ఇస్తామంటూ చాలా కంపెనీలు ముందుకొచ్చాయని వివరించారు. 99 శాతానికిపైగా వస్తువులు 5% పన్ను పరిధిలోకి 'పేద, మధ్య తరగతి ప్రజల అవసరాలు, వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈ, స్టార్టప్‌లను దృష్టిలో పెట్టుకుని ఐదు దశలుగా వడపోసి జీఎస్టీ 2.0 తయారు చేశాం. నాలుగు శ్లాబుల్లో రెండే(5, 18 శాతం) ఉండేలా చూశాం. 12 శాతం పన్ను ఉన్న వాటిలో 99శాతానికి పైగా వస్తువులను 5 శాతం శ్లాబ్‌కు తీసుకొచ్చాం. 28 శాతం చెల్లిస్తున్న 90 శాతానికి పైగా వస్తువులను 18 శాతం శ్లాబులోకి తీసుకొచ్చాం. ఒక దేశం.. ఒక పన్ను.. ఒక విజన్ లక్ష్యంతో జీఎస్టీ కౌన్సిల్ ఏర్పాటుచేశాం. రెన్యువబుల్ ఎనర్జీ, చిన్నతరహా పరిశ్రమలకు ఒక ప్రొడక్టివిటీ లింక్ ఇన్సెంటివ్(పీఎల్ఐ) ఇస్తున్నాం. నెక్స్ట్ జెన్ జీఎస్టీతో పది పీఎల్ఐలను ప్రజలకు ఇచ్చినట్లు అవుతుంది. ప్రాసెస్డ్ పాలు, పన్నీర్... 5 శాతం పన్ను నుంచి జీరోకు వచ్చాయి. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ నాప్‌కిన్స్‌పై పన్ను తీసేశాం. వ్యవసాయ ఉత్పత్తులన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాం. రైతులకు ఖర్చులు తగ్గనున్నాయి. సిమెంట్ 18 శాతానికి, సబ్బులు, హెయిర్ ఆయిల్స్ వంటివి 18 శాతం నుంచి 5 శాతానికి వచ్చాయి. వంట సామగ్రి, నెయ్యిలను 12 నుంచి 5 శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగేలా.. కార్లు, ఫ్రిజ్‌లు, ఏసీలపై పన్నును 28 నుంచి 18 శాతానికి తగ్గించాం' అని నిర్మల వివరించారు.

**రూ.22.08 లక్షల కోట్లకు పెరిగింది**

'2017కు ముందు 17 రకాల పన్నులు.. వాటిపై 8 సెస్సులు ఉండేవి. 65 లక్షల మంది పన్నులు చెల్లించేవారు. ఈ 8 ఏళ్లలో చెల్లింపుదారుల సంఖ్య 1.51 కోట్లకు చేరింది. 2018లో రూ.7.19 లక్షల కోట్లు జీఎస్టీ ఆదాయం రాగా, 2025లో రూ.22.08 లక్షల కోట్లకు పెరిగింది. ఆ నిధులతోనే వందే భారత్ రైళ్లను తీసుకొచ్చాం. కొత్తగా 65కు పైగా హైవేలను నిర్మించాం. విమానాశ్రయాలు రెట్టింపయ్యాయి. రక్షణ రంగంలో ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి. స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలు, ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాం. డయాగ్నోస్టిక్ పరికరాలు, కొన్ని మందులపై పన్నులను బాగా తగ్గించాం. బీమా పథకాలపై సున్నా చేశాం' అని మంత్రి చెప్పారు.

**వారి మాటలు వింటే బూతులొస్తాయి**

'యూపీఏ ప్రభుత్వంలో పలు వస్తువులపై 30 శాతం ఉన్న పన్నును మేం 5 శాతానికి తీసుకొచ్చాం. వారి హయాంలో రకరకాల ట్యాక్స్‌లుండేవి. ఆనాడు జీఎస్టీని తీసుకురాలేని వారు, ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తూ మాట్లాడుతున్నారు. వారి మాటలు వింటే నాకు బూతులొస్తాయి. వారికి రాజకీయంగా గట్టి సమాధానం ఇవ్వొచ్చు. కానీ ఇప్పుడు కాదు' అంటూ నిర్మల వ్యాఖ్యానించారు.

**సమావేశానికి హాజరైన వివిధ రంగాల ప్రతినిధులు**

ఇద్దరు ప్రగతిశీల నేతల నేతృత్వంలో ఐసీయూలో ఉన్న ఏపీకి ఆక్సిజన్ అందించి నడిపిస్తూ.. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేస్తున్న కృషి అద్వితీయమని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. 'అన్ని రాష్ట్రాల నుంచీ జీఎస్టీకి సంబంధించి వచ్చిన విభిన్న ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు వెలువరించారు. ప్రగతిశీల నేతలు మోదీ, చంద్రబాబుల నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం. ఎన్నికల ముందు ధరలు తగ్గించే చర్యలను గత ప్రభుత్వాల్లో చూశాం. ఇప్పుడు దేశ ప్రజల మేలు కోసం జీఎస్టీ సంస్కరణలు చేపట్టడం చూస్తున్నాం' అని అన్నారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ... జీఎస్టీ ద్వారా ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఒనగూరాయన్నారు. సమావేశంలో విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, భాజపా విశాఖ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిప్పర్.. హారర్

**వాహనదారుల పాలిట మృత్యుశకటాలు**

**అధిక లోడు, మితిమీరిన వేగంతో భయోత్పాతం**

**రోడ్లపై అడ్డూ అదుపూ లేకుండా హల్‌చల్**

**చాలా బండ్లు రాజకీయ నాయకుల చేతుల్లోనే**

విజయవాడ

పరిమితికి మించిన లోడు.. మితిమీరిన వేగం.. అడ్డూ అదుపూ లేదన్నట్టుగా రోడ్లపై టిప్పర్లు దూసుకెళ్తున్నాయి. ఇక ఖాళీ బండి అయితే పట్టపగ్గాలుండవు. డ్రైవర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ లేకపోవడం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, మితిమీరిన వేగం కారణంగా టిప్పర్లు మృత్యుశకటాలుగా మారుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎందరో అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలో టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి ఓ కారును ఢీకొట్టడంతో ఏడుగురు మరణించారు. రోడ్డుపై టిప్పర్ కనపడగానే వాహనదారులు, పాదచారులు బెంబేలెత్తిపోయే పరిస్థితి నెలకొంది. టిప్పర్ డ్రైవర్లు అందరూ నిర్లక్ష్యంగా ఉంటారని కాదు కానీ చాలా వరకు రోడ్లపై భయానక వాతావరణం సృష్టిస్తున్నాయి. ఇసుక, మట్టి, గ్రావెల్ వంటి వాటిని తరలించడానికి టిప్పర్లు వాడుతారు. కొండలు, క్వారీల్లోకి వెళ్లి రావాల్సి ఉన్నందున టిప్పర్లకు ఎక్కువ పవర్ ఉంటుంది. లోడు బండ్లు కూడా చాలా వేగంగా వెళ్తాయి. ఖాళీ బండ్లు అయితే ఇక చెప్పనవసరం లేదు. డ్రైవర్లకు ట్రిప్పులను బట్టి డబ్బులు ఇస్తుండటంతో ఎన్ని ఎక్కువ ట్రిప్పులు తోలితే అంత డబ్బు వస్తుందనే ఆశతో మితిమీరిన వేగంతో వెళ్తున్నారు. తమకు దారి ఇవ్వకపోతే ఇతర వాహనదారుల చెవులకు చిల్లులు పెడుతున్నారు. మామూలు రహదారులపై మోటారు సైకిల్‌ను తిప్పినట్టుగా తిప్పేసి ప్రజల ప్రాణాలు తీసేస్తున్నారు. టిప్పర్లు వస్తున్నాయంటే పక్కకు పారిపోయే పరిస్థితి రహదారులపై కనిపిస్తోంది. వాటికి అడ్డుకట్ట వేయాల్సిన ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నాయి. టిప్పర్ యజమానులకూ కాసులపై ఉన్న ధ్యాస ప్రజల



ప్రాణాలపై ఉండడం లేదు.

**రాష్ట్రంలో 70 వేల టిప్పర్లు**

రాష్ట్రంలో ఉన్న భారీ వాహనాల్లో లారీల తర్వాత టిప్పర్ల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. మొత్తం 70 వేల టిప్పర్లు ఉన్నాయి. ఇవి కాకుండా 4 లక్షల లారీలు ఉన్నాయి. వాటిలో 2.75 లక్షలు నేషనల్ పర్మిట్ ఉన్నవి ఉన్నాయి. లారీలు సరుకు రవాణాకు మాత్రమే వెళుతుంటాయి. మట్టి, ఇసుక, సిమెంట్, కంకర వంటి రవాణాకు టిప్పర్లను ఉపయోగిస్తున్నారు. ఇసుక రీచ్‌లు, గ్రానైట్, గ్రావెల్ క్వారీలు ఉన్న ప్రాంతాల్లో ఈ టిప్పర్ల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతోంది. ఈ టిప్పర్లు ఎక్కువగా ప్రజాప్రతినిధుల చేతుల్లో ఉన్నట్టు తెలుస్తోంది. అధికారంలోకి రాగానే ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో టిప్పర్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నియోజకవర్గాల్లో జరిగే మైనింగ్‌లో కాంట్రాక్ట్‌కు ఇస్తున్నారు. ఇసుక రీచ్‌లు ఉన్న జిల్లాలో ఇసుక తరలింపునకు ఉపయోగిస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో ఇ సుక రీచ్‌లు ఎక్కువగా ఉండడంతో టిప్పర్ల కొనుగోలు పెరుగుతోంది. సాధారణంగా ఆరు చక్రాల టిప్పర్‌కు 12 టన్నులు, 10 చక్రాల వాహనానికి 20 టన్నులు, 12 చక్రాల టిప్పర్‌కు 25 టన్నులు, 14 చక్రాల వాహనానికి 30 టన్నులు, 16 చక్రాల వాహనానికి 35 టన్నులు లోడ్ వేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను టిప్పర్లు, లారీలు పాటించడం లేదన్నది బహిరంగ రహస్యం. టిప్పర్ బాడీని దాటేసి పైకి కనిపించేలా ఇసుక, గ్రావెల్‌ను నింపుతున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా దానిపై టార్పాల్‌ను గట్టిగా కట్టాలి. అయితే లోడింగ్ పూర్తవ్వగానే పైపైన టార్పాల్ కట్టి వదిలేస్తున్నారు. టిప్పర్లు వేగంగా వెళ్లినప్పుడు ఈ టార్పాల్ పైకి ఎగిరిపోవడంతో ఇసుక, గ్రావెల్ బయటకు వస్తున్నాయి. ఇవి రోడ్లపై పడటం, ద్విచక్ర వాహనదారుల కళ్లలో పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం 5 టన్నుల అధిక లోడ్ లేకుండా ఏ ఒక్క టిప్పర్ రోడ్డు పైకి రావడం లేదని అధికారులు చెబుతున్నారు. హెవీ లోడ్‌తో వేగంగా వెళ్లే టిప్పర్‌కు బ్రేక్ వేసినా వాహనం అదుపులోకి రాదని, కొంత దూరం వరకు బ్రేక్ పని చేయదని చెబుతున్నారు.

**రాజకీయ గండం**

బిల్డర్లు, కాంట్రాక్టర్లు టిప్పర్ల యజమానులుగా ఉంటున్నారు. ఇసుక రీచ్‌లు, క్వారీలు నడిపేవారు, రోడ్డు నిర్మాణం చేసే కాంట్రాక్టర్లు రవాణా నిమిత్తం వాటిని కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారంలో వచ్చే ఇబ్బందుల నుంచి తప్పించుకుని, అక్రమార్జనను పెంచుకునేందుకు పార్ట్‌టైమ్ పొలిటీషియన్ అవతారం ఎత్తుతున్నారు. పదవులను దక్కించుకుని అధికారం అండతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు.

**అనుభవం లేకుండా డ్రైవింగ్**

భవన, రహదారుల నిర్మాణ సామగ్రిని అత్యధికంగా టిప్పర్లు రవాణా చేస్తున్నాయి. యజమానులు బాగానే సంపాదిస్తున్నా డ్రైవర్ల జీతాల విషయంలో కక్కుర్తి పడుతున్నారు. తక్కువ జీతానికి పని చేసే యువత చేతికి యజమానులు స్టీరింగ్ ఇస్తున్నారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని క్వారీల్లోని కంకర, డస్ట్‌ను తరలించేందుకు అనుభవం లేని యువకులను డ్రైవర్లుగా నియమించుకుంటున్నారు. కొన్ని క్వారీల్లో మైనర్లు డ్రైవర్లుగా ఉంటున్నారు. పరిమితికి మించిన వేగం, రోడ్డు ప్రమాదకర మలుపుల్లోనూ అతివేగం, రాంగ్ రూట్‌లో టిప్పర్లను తిప్పుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు.

## ప్రత్యేక అవసరాలు గల వారికి ట్రై సైకిళ్లు పంపిణీ



గన్నవరం, స్వర్ణసాగరం:

నియోజకవర్గంలోని ప్రత్యేక అవసరాలు గల వారికి రూ. 12.60 లక్షల విలువ గల బ్యాటరీతో నడిచే 21 ట్రై సైకిళ్లను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో యార్లగడ్డ పర్యటించిన సమయంలో ప్రత్యేక అవసరాలు గలవారు తమకు ట్రైసైకిళ్ళు ఇప్పించాలని యార్లగడ్డ ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావ్ వీరికి ట్రై సైకిళ్ళు మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకువాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ట్రై సైకిళ్లు అవసరమైన వారి వద్ద దరఖాస్తులు సేకరించిన ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సేకరించిన దరఖాస్తులకు ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫారసు లేఖ ను జత చేసి ఈ దరఖాస్తులను వికలాంగుల సంస్థకు పంపించి వీరికి ట్రై సైకిళ్ళు మంజూరు చేసే వరకు నిరంతరాయంగా సంప్రదింపులు జరిపారు. ఎమ్మెల్యే సిఫార్సు మేరకు బాపులపాడు మండలంలో ఇద్దరికీ, విజయవాడ రూరల్ మండలంలో ముగ్గురుకి, గన్నవరం మండలంలో 13 మందికి, ఉంగుటూరు మండలంలో ముగ్గురుకి మొత్తం 21 మందికి ఒక్కొక్కటి రూ. 60 వేల విలువ చేసే బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళను వికలాంగుల సంస్థ మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఎనికేపాడులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకట్రావు లబ్ధిదారులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చడంలో కుటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశయాలు ఆకాంక్షల మేరకు తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం, బాపులపాడు, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు వరుసగా గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, టిడిపి నాయకులు మేడేపల్లి రామ, యనమదల సతీష్, బోడపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి అసైన్డ్ రైతులకు శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేస్తున్నారు. సీఆర్డీఏ అధికారులకు కూడా పలుమార్లు వినతులు సమర్పించుకున్నారు. దీంతో రైతులు, భూ యజమానుల ఇబ్బందిని సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ల్యాండ్ పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో 'అసైన్డ్' పదం తొలగించి, పట్టా భూమి అని పేర్కొనాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ చట్టం 9.24లోని కాలమ్ నంబర్ 7, రూల్ నంబర్ 11(4) క్లాజ్‌ను సవరిస్తూ ప్రభుత్వం బుధవారం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ల్యాండ్ పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో 'అసైన్డ్' పదానికి బదులు 'పట్టా భూమి' అని పేర్కొనాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ జీవో ఎం.ఎస.నంబర్ 187ను విడుదల చేశారు.

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు




-మొదటిపేజీ తరువాయి

అవకాశం ఉంది. సూపర్-6 పథకాలతో పాటు పీ-4, రాష్ట్రంలో పెట్టుబడులు- పరిశ్రమల స్థాపన, డీఎస్సీతో 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, సాగునీటి ప్రాజెక్టులు వంటి 20కి పైగా అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించాలని తెదేపా ప్రతిపాదించనుంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం సమీక్షించారు. స్పీకర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సభ్యుల హక్కులకు భంగం అంశంపై ఛైర్మన్ మోషేనురాజు అధికారులతో చర్చించారు. ఎమ్మెల్సీలకు సంబంధించి 20, ఎమ్మెల్యేలవి 7 ఫిర్యాదులున్నాయని తెలిపారు. వారి గౌరవానికి భంగం కలగకుండా, ప్రొటోకాల్‌ను విధిగా పాటించేలా జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. సమావేశాల నేపథ్యంలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. సభలో నేడు: శాసనసభ ఉదయం 9గంటలకు, శాసనమండలి 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ప్రశ్నోత్తరాలతోనే సమావేశాలు మొదలవుతాయి. తర్వాత ప్రభుత్వానికి సంబంధించి కొన్ని పత్రాలను ప్రవేశపెడతారు. అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ(బీఏసీ) సమావేశం అవుతుంది. ఈ సమావేశాల్లో సభను ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చించాలనే ఎజెండాను అందులో ఖరారు చేస్తారు. శాసనమండలి బీఏసీ శుక్రవారం సమావేశం కానుంది.

ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లులపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు మంత్రిమండలి గురువారం భేటీ కానుంది. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఎలా స్పందించాలనే దానిపై సీఎం చంద్రబాబు నిర్దేశించనున్నారు. వైకాపా శాసనసభాపక్ష భేటీ నేడు: శాసనసభకు వెళ్లకూడదని నిర్ణయించుకున్న వైకాపా.. శాసనమండలికి మాత్రం హాజరవుతుంది. గురువారం మధ్యాహ్నం ఆ పార్టీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శాసనసభ్యులు బయట ఏయే అంశాలపై మీడియాతో మాట్లాడాలి, ఎమ్మెల్సీలు మండలిలో ఎలా వ్యవహరించాలనే దానిపై ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ మార్గనిర్దేశం చేయనున్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# మహిళలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా స్వస్థ్ నారీ అభియాన్

## ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహించి కుటుంబాలను స్వశక్తిగా బలోపేతం చేయడమే లక్ష్యం

### వైద్యులు మోహన్ రంగ, ప్రవీణ

స్వర్ణ సాగరం ఓజిలి సెప్టెంబర్ 17:

మహిళలకు మెరుగైన వైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం) ప్రారంభించారని వైద్యాధికారి మోహన్ రంగ పేర్కొన్నారు. మండలంలోని అత్తివరం గ్రామంలో స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి వచ్చే నెల 2 వరకూ సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి పీహెచ్‌సీలోని వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టారని వివరించారు. మహిళలకు మెరుగైన వైద్యసేవలు: ఇందులో ప్రధానంగా మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి వివరించనున్నారు. కుటుంబాలను స్వశక్తిగా బలపేతం చేయడం కోసం, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. మహిళల్లో ముఖ్యంగా గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లను గుర్తించి తగిన పరీక్షలను నిర్వహిస్తారని సూచించారు.



మహిళలు, కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తిస్తారన్నారు. క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్యసేవలు, వయో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలను సైతం చేస్తారని తెలియజేశారు.గర్భిణులకు మదర్అండ్‌చైల్డ్ ప్రొటెక్షన్ (ఎంసీపీ) కార్డులను అందిస్తారన్నారు. పోషకాహారం పై తగిన అవగాహన, కౌన్సెలింగ్ చేస్తారని చెప్పారు. పిల్లలలో సికిల్‌సెల్ ఎనీమియా ఉన్నట్లయితే దాన్ని గుర్తిస్తారని సూచించారు. చిన్నారులు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారన్నారు. యుక్తవయసు బాలికలకు శుభ్రత గురించి వివరిస్తారని తెలిపారు. అయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను అందిస్తారన్నారు. పిల్లల వైద్య నిపుణులు, గైనకాలజిస్టులు, చర్మవ్యాధి నిపుణులు, జనరల్ మెడికల్ అధికారులు ఇందులో పాల్గొంటారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు, 70ఏళ్లు దాటిన వారికి వయో వందన కార్డుల జారీకి వివరాలను ఇందులో నమోదు చేసుకుంటారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డిప్యూటీహెచ్ఈఓ ఏ సుభాషిని, ఏవీఎస్ రాజగోపాల్, ఎం పి హెచ్ ఎస్ కే ప్రసాద్, ఎం పి హెచ్ ఎస్ ఎం రుతునిన్యా, ఎం ఎల్ హెచ్ పీ ఝాన్సీ రమణి, మాజీ మండల కన్వీనర్ జరుగుమల్లి బాబు రెడ్డి, సర్పంచ్ రమణయ్య, ఏఎన్ఎంఎస్ కుసుమ కుమారి, ఎంపీహెచ్ఏఎం కె వేణుగోపాల్, ఎస్ వి కే రమాదేవి, పి సునంద, జి సుప్రజ, బి పద్మజ, సూపర్వైజర్ పోలమ్మ, అంగన్వాడి సిబ్బంది వనమ్మ పద్మ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

# త్వరలో నాయుడుపేట ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

## ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్

స్వర్ణ సాగరం(నాయుడుపేట) సెప్టెంబర్ 17

నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నూతన నూతన పాలకవర్గం త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఎ ఎం సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు.బుధవారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో నూతన పాలకవర్గ సభ్యులు,ఏఎంసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం తేదీ ఏర్పాట్లపై చర్చించారు.తమపై నమ్మకం ఉంచి నాయుడుపేట ఏఎంసీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ లకు ధన్యవాదములు తెలియజేశారు.త్వరలో ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార తేదీని వెల్లడిస్తామని





నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ప్రత్యేక డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్న కురుగొండ పిఏసిఎస్ చైర్మన్ దారా అంకయ్య పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,గంజి సుధాకర్,వైస్ చైర్మన్ కిలారి గోపీ, డైరెక్టర్లు కాటూరు కోటేశ్వరరావు, కుచిహవాడ పవిత్రా రెడ్డి, తుపాకుల కన్యమ్మ, సి హెచ్ సుజాత,కామిరెడ్డి కేశవ రెడ్డి,సి హెచ్. వేణయ్య,గోను బాబు, రాపూరు కస్తూర మ్మ,పాలూరు భాస్కర్,బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండూరు సోమ్య,గిండి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "శ్రీ జ్వాలాముఖి అమ్మవారి "నవరాత్రి ""

## మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించిన చైర్ పర్సన్ కోడూరు రాజేశ్వరి

### సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 17

మండలంలోని వరిగొండ శ్రీ జ్వాలాముఖి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల కరపత్రాలను బుధవారం ఆలయ చైర్ పర్సన్ కోడూరు రాజేశ్వరి ఆవిష్కరించారు. ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో ధర్మకర్తలమండలి సభ్యులు కర్పూరపు భాస్కర్ రెడ్డి జానాజ్యోతి నెల్లూరు కల్పన పాందుగుల అమృత మద్ది నేటి తిరుపాలు అన్నం శివ శంకర్ భూదురు మురళిఎక్స్ అఫీషియో సభ్యులు బోద్దుకూరుశ్రీనివాసన్ శర్మఆధ్వర్యంలో ఉభయకర్తల నిర్వహణలో ఈ వేడుకలు జరుగుతున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తాత శ్రీనివాసరావు తెలిపారుఈ నవరాత్రులలోప్రతిరోజు పల్లకి సేవ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.6 మాసాల కాలంలో హుండీ ఆదాయంరూ 2 లక్షల 49 వేల 447శ్రీ జ్వాలాముఖి ఆలయ హుండీ ఆరు మాసాలకుగాను లెక్కించగా రూ 2లక్షల 49 వేల 447 వచ్చినట్లు ఈవో తాతా శ్రీనివాసరావు వెల్లడించారు.ఈ లెక్కింపులోఆలయ చైర్ పర్సన్ కోడూరు రాజేశ్వరి కొరుటూరు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణ అధికారి పి కవితస్థానిక భక్తులు ఉన్నారు

# పూతలపట్టులో ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు



ఐరాల, సెప్టెంబర్ 17 స్వర్ణ సాగరం

ఐరాల,పూతలపట్టు మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరయ్యారు. మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా భారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై గర్వకారణంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు మంచి పాలన, పారదర్శకత, అభివృద్ధి అనే లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న ఆయనకు ఈ జన్మదినం సందర్భంగా మన అందరం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు. నరేంద్ర మోడీ దీర్ఘాయుష్మంతులై దేశానికి మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో ఎన్ పి ఎం సి కార్యక్రమం

ఐరాల, సెప్టెంబర్ 17 స్వర్ణ సాగరం

ఐరాల ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో ఐ సి ఎం ఆర్ టీం వారు సీ.ఎం. సి. వేలూరు నుండి విచ్చేశారు ఎన్ పి ఎన్ సి పి ప్రోగ్రాం లో భాగంగా రక్తపోటు, మధుమేహం, మరియు సి ఓ పి డి, ఆస్తమా, రోగులను కమ్యూనిటీ పరిధిలో ఎలా గుర్తించాలి , స్క్రీనింగ్ నిర్వహించాలి, మేనేజ్మెంట్ చేయాలి, డైటరీ నోటిఫికేషన్, రిఫరల్ సిస్టం,ను ఎలా నిర్వహించాలో ఎం ఎల్ హెచ్ పి లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ను నిర్వహించారు మొదటగా డాక్టర్ రెడ్డప్ప మాట్లాడుతూ మన దేశంపై దేశ జనాభా పై నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రభావం ఎక్కువగా ఉంది అని వాటిని కమ్యూనిటీ పరిధిలో గుర్తించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు తదుపరి డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ రక్తపోటు మధుమేహం సి ఓ పి డి రోగాలకు గల కారణాలు లక్షణాలు కాంప్లికేషన్స్ మేనేజ్మెంట్ మేనేజ్మెంట్ ఫర్ కాంప్లికేషన్స్ అంశాలను సుదీర్ఘంగా చర్చించి ఎమ్మెల్యే హెచ్ పి లకు వివరించారు

హెచ్ డబ్ల్యు సి పరిధిలో దొరికే రిసోర్సెస్ ను




సద్వినియోగ పరుస్తూ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ని ఎలా చికిత్స ఇవ్వాలి ఎలా కాంప్లికేషన్స్ నివారించాలి అనే అంశాలను వివరించారు దగ్గరలోని రెఫెరల్ సిస్టం ని వినియోగించుకోవాలని ప్రజలలో ముఖ్యంగా అవేర్నెస్ సెషన్స్ను కండక్ట్ చేయాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు లోకేష్ , జ్యోతిర్మయి, రేష్మ, గ్రేస్, శంకరి, పాల్విన్ , సూపర్వైజర్ చిన్నమ్మ , ఎమ్ ఎల్ హెచ్ పీ లు పాల్గొన్నారు.

# ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



బుట్టాయిగూడెం/జీలుగుమిల్లి స్వర్ణ సాగరం

పోలవరం నియోజకవర్గంలోని బుట్టాయిగూడెం క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు,మొదట కేక్ కట్ చేసి మోదీ దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,దేశ అభివృద్ధి దిశగా మోదీ కృషి విశేషమని, ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో గౌరవప్రద స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు,సాధారణ కుటుంబం నుండి అగ్ర స్థానానికి ఎదిగి ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచిన మోదీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు,మోదీ తీసుకున్న ప్రతి నిర్ణయం దేశ ప్రజల సంక్షేమానికే, పేదల కోసం సంక్షేమ పథకాలు, యువత కోసం అవకాశాలు, అంతర్జాతీయ వేదికపై భారత ప్రతిష్ట పెంచడం ఇవన్నీ ఆయన గొప్ప నాయకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి, ఇటువంటి నాయకుడి పుట్టినరోజును జరుపుకోవడం ప్రతి భారతీయుడి గర్వకారణం అని అన్నారు,ఈ సందర్భంగా కూటమి నాయకులు కరాటం ఉమా, దుగ్గిన శ్రీనివాస్,నాలి శ్రీనివాస్,బుట్టాయగూడెం మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు,పూనెం ఆదిత్య, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో నారాయణ రెడ్డి కలిసిన పీఏసీఎస్ అధ్యక్షుడు దారా అంకయ్య



స్వర్ణ సాగరం ఓజిలి సెప్టెంబర్ 17:

ఓజిలి ఎంపీడీవో గా ఎం నారాయణరెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో కురుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ధారా అంకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కురుగొండ గ్రామపంచాయతీ లోని పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకుని వచ్చారు. మండల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

# పెద్దపరియలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ యాదవ్



స్వర్ణ సాగరం ఓజిలి సెప్టెంబర్ 17:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను దేశవ్యాప్తంగా మహిళలు మరియు పిల్లలకు ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడం, మెరుగైన ప్రాప్యత, నాణ్యమైన సంరక్షణ మరియు అవగాహనను నిర్ధారించడం ధ్యేయంగా పనిచేస్తున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ యాదవ్ తెలిపారు. మండలంలోని పెద్దపరియ ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాలు మహిళలు మరియు పిల్లల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించారన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం బిజెపి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యులతో కలిపి మొక్కలు నాటారు. ఆరోగ్య కేంద్రానికి చేసిన గర్భవతులు బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వినీషా, మాజీ మండల అధ్యక్షుడు ఆరుమాళ్ళ వరప్రసాద్, కురుగొండ పిఏసిఎస్ డైరెక్టర్ కొండూరు రవీందర్ రాజు, వైద్య సిబ్బంది చలపతి, కన్నా వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజలు మెచ్చిన"ప్రధాని

## కమ్మవారి అన్నదాన సత్రం ట్రస్ట్ కి 1,1116 రూపాయలు విరాళం

ట్రస్ట్ సభ్యులకి విరాళం అందజేస్తున్న మద్దిపట్లపల్లి నాగేశ్వర చౌదరి



కాణిపాకం,సెప్టెంబర్ 17 స్వర్ణ సాగరం

కాణిపాకం కమ్మవారి అన్నదాన సత్రం ట్రస్ట్ కి విరాళం. కాణిపాక లో నిర్వహించనున్న కమ్మవారి నిత్య అన్నదానం సత్రం ట్రస్ట్ కి 1,1,116 రూపాయలు విరాళం ట్రస్ట్ సభ్యులకి అందజేసిన మద్దిపట్లపల్లి నాగేశ్వర చౌదరి, కుమారులు భార్గవ్, ప్రణీత్, లు విరాళం అందజేశారు.

## కాణిపాకం స్వామివారి 21 కేజీల లడ్డు ప్రసాదం ఆరు లక్షల 25 వేలు

వేలంపాటలో దక్కించుకున్నవారు

వికలాంగుల కళ్యాణ వేదిక సుభాష్ గుప్త హైదరాబాద్



కాణిపాకం, సెప్టెంబర్ 17 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామివారి లడ్డు ప్రసాదం 6,25,000. కాణిపాకం శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో నేడు చివరి రోజు తెప్పోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారి మహా ప్రసాదం 21 కేజీల లడ్డు ను వేలం వేయడం జరిగినది. వేలంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, వికలాంగుల కల్యాణ వేదిక సుభాష్ గుప్తా , హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ స్వామివారి మహా ప్రసాదం 21 రోజులు,21 కేజీల లడ్డూను 6,25,000 రూపాయలు దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఏఈఓ రవీంద్రబాబు, ప్రసాద్ దేవ స్థానం అధికారులు, ఆలయ మాజీ చైర్మన్ మణి నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, పూర్ణచంద్రరావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విలుకాని పల్లెలోస్వస్ట్ నారి సశక్తుఅభియాన్



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 17

మండలంలోని విలుకానిపల్లి గ్రామ పంచాయతి కార్యాలయం నందుబుధవారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం లో భాగముగా మొదటిరోజు కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి Dr.జి. హేన అధ్యక్షతన మహిళల సంపూర్ణ ఆరోగ్యము కోసం ప్రత్యేక వైద్య శిబిరం మరియు అంగన్వాడి పౌష్టికాహారం కొరకు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిబిరం నందు గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు పాల్గొనడం జరిగినది. వీరికి పౌష్టికాహార,క్యాన్సర్ పరీక్షలు, మాతా సంరక్షణ సేవలు,వ్యాక్సినేషన్ శిశు సంరక్షణ సేవలు, వ్యాధినిరోధక టీకాల కార్యక్రమము,ఆరోగ్య గుర్తింపు కార్డు జారీ, ఉచిత మందులు పంపిణీ, కంటి పరీక్షలు చికిత్స,దంత పరీక్షలు చికిత్స,చెవి ముక్కు గొంతు వ్యాధుల పరీక్షలు మధుమేహము రక్తపోటు పరీక్షలు మరియు చికిత్స,మానసిక వ్యాధుల పరీక్షా చికిత్స, మరియు కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం పై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ జి. పావని, సూపర్వైజర్ సతీష్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ జయరామరాజు, ఏఎన్ఎం. చంద్రసేనమ్మ. MLHPs, ఆశ వర్కర్స్ మరియు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## మండల స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు

స్వర్ణసాగరం డోర్నకల్ సెప్టెంబర్ 17



డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జరిగిన మండల స్థాయి ఆటల పోటీలలో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లా స్థాయి కి ఎంపికయ్యారు.. అండర్ 14 కబడ్డీ పోటీలలో బి ఉమేష్, పర్వ్ జైన్, అండర్ 17 కబడ్డీ పోటీలలో బి. రామ్, బి. లక్ష్మణ్, సుధీర్, అండర్ 14 వాలీబాల్ పోటీలలో ధరణి ప్రతాప్, అరవింద్ ,పర్వ్ జైన్, శర్మ జైన్, నెహత్, అండర్ 17 వాలీబాల్ పోటీలలో హర్ష, అభిషేక్ , అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు , ప్రిన్సిపల్ ఆఫ్సర్ బేగం,శ్రీనివాస్, అభినందించారు





## నరుకూరు గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

మండలంలోని నరుకూరు గ్రామ సచివాలయంలో బుధ వారం భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను రాజకీయాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజా హృద యాలను దోచుకున్న ప్రధానిగా నరేంద్ర మోడీని కీర్తించారు. ఆయన పాలనలో దేశం సుభిక్షంగా ఉండడం గర్వకార ణమన్నారు క్రమశిక్షణ గల నేతగా భావితరాలకు మార్గదర్శిగా ఆయన సేవలు నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నం శారద ఎంపీటీసీ రఘుబాబు గ్రామ కార్యదర్శి పి ప్రవళిక భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నం శ్రీనివాసులు తుళ్లూరు జనార్ధన పాకం వెంకయ్య ఈ దూరు నాగేశ్వరరావుఅరికాటి వెంకటేశ్వర్లు నక్క సూరిబాబు నాగూరు వెంకయ్య నా పూరు రాథయ్యసమంత రెడ్డి సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

## చేపల చెరువులను సందర్శించిన కృషివిజ్ఞాన్ శాస్త్రవేత్తలు

నెల్లూరుస్వర్ణ సాగరం సెప్టెంబర్ 17





అల్లూరు మండలంలోని అల్లూరు మరియు గోగులపల్లె గ్రామాలలో చేపల చెరువులను కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు శాస్త్రవేత్తలు హరి సాదు మరియు డా. ఎస్. లోకేష్ బాబు సందర్శించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు చెరువులలో చేపల శాంప్లింగ్ చేసి, వాటి ఎదుగుదలను పరిశీలించారు. చేపలలో పేను ను (ఆర్గులస్) సమస్యను గమనించి, ఇది చేపల శరీరానికి అంటుకొని రక్తం, శరీర ద్రవాలను పీలుస్తూ గాయాలు కలిగిస్తుందని, దీని వలన చేపలు బలహీనమై ఇతర వ్యాధులకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. నివారణ కోసం చెరువులో నీటిని తరచూ మార్చడం, అలాగే ఎక్తోరిడ్ ప్లస్ ఏ 400 మి.లీ. ఒక ఎకరాకు వాడడం ద్వారా సమర్థవంతంగా నియంత్రించవచ్చని సూచించారు. అదేవిధ ంగా ప్లాంక్టన్ క్రాష్ సమస్య కూడా గమనించబడింది. దీని నివారణ కొరకు ఫెర్మెంటెడ్ ఫీడ్ మిశ్రమాన్ని 200 లీటర్లు ఒక ఎకరాకు వాడితే మంచి ఫలితాలు వస్తాయని శాస్త్రవేత్తలు సూచించారు.చెరువులలో జిలేబీ చేపలు అధికంగా ఉన్నట్లు గుర్తించి, వాటిని మాన్యు వల్‌గా ఏరి పారేయడం కంటే వృధాగా ఉన్న చెరువులలో స్టాక్ చేయడం ద్వారా అధిక ఆదాయాని పొందుతూ నియంత్రించవచ్చని రైతులకు సూచించారు.తరువాత డా. ఎస్. లోకేష్ బాబు వరి పండించే రైతులతో ముఖాముఖి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రాబోయే రబీ సీజన్‌లో సాగు చేయదగిన వరి రకాలపై క్లుప్తమైన సూచనలు అందించారు.

## రైతులకు ఎరువులు రుణాలు సకాలంలో అందేలా కృషి చేస్తా



సరిపల్లి స్వర్ణ సాగరం

కొయ్యలగూడెం మండలం సరిపల్లి సొసైటీ అధ్యక్షులుగా (చైర్మన్) నియమించబడిన యంద్రపాటి కృష్ణమూర్తి ఈరోజు సొసైటీ ప్రాంగణంలో సొసైటీ కార్యదర్శి అడపా నాగేశ్వరావు సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు మరియు సొసైటీ డైరెక్టర్ గా మన్యం సత్తిపండు వంక వెంకటేశ్వరరావు పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా యేంద్రపాటి కృష్ణ మూర్తి మట్లాడుతు సరిపల్లి సొసైటీ ద్వారా రైతులకు అందిం చాల్సిన ఎరువులను, రుణాలు సకలంలో అందించెందుకు కృషి చేస్తాను అని అన్నారు తనకి పదవి రావడానికి కారకులైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి కి గ్రామ సర్పంచ్ తాడేపల్లి గోపి కి మరియు ఎన్డిఏ కూటమి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారుకొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, సరిపల్లి గ్రామ సర్పంచ్ తాడేపల్లి గోపి, మాజీ సర్పంచ్ మరియు నీటి సంఘం అధ్యక్షులు కనుమూరి సీతారామరాజు, ఉప సర్పంచ్ కనుమూరి సింహాద్రి రాజు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంకిపాటి బాబురావు జనసేన పార్టీ నాయకులు ఎంద్రపాటి వెంకటస్వామి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ 75వ జన్మదిన వేడుకలు..

నాయుడుపేట బిజెపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబరు17.



భారత ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన వేడుకలను బుధవారం నాయుడుపేట పట్టణంలో స్థానిక బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టా రు. అనంతరం వా రు మాట్లా డుతూ ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాల తో,సుఖ సంతోషాలతో ఉంటూ దేశ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆకాంక్షించా రు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రత్యేక స్థానం లభించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్య క్షులు బొల్లకాయల విజయభాస్కర్, బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి ఆశా చెంచు కృష్ణయ్య, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం, బిజెపి నేతలు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, హంస పృధ్వి, పట్టుకోట రవి,పుట్టు వీరయ్య,కె. రమణయ్య, చిట్టి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## "కేవి నాయుడు అనే నేను"



పెళ్ళకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్16.

" కె.వి నాయుడు అనే నేను" ( కొచ్చర్ల వెంకటరమణయ్య నాయుడు ) చిల్లకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడుగా రైతులందరికీ రాజకీయాలకు అతీతంగా పరిపూర్ణ సేవలు అందిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నట్లు వెల్లడించారు. చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షుడిగా నూతనంగా పదవి దక్కించుకున్న రావులపాడు గ్రామానికి చెందిన కొచర్ల వెంకట రమణయ్యనాయుడు మంగళవారం నాయుడుపేటలోని శ్రీనివాసకల్యాణ మండపంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా కె.వి నాయుడు మాట్లాడుతూ రైతులకు అయన అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు దూరంగా, తారతమ్య భేదాలు పాటించకుండా సహకార సంఘంలోని రైతులందరకు పూర్తిస్థాయి సేవలందిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీ రుణాలను నిబంధనలకు లోబడి అన్నదాతల అభివృద్ధి కోసం అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. రైతులు ఎదుర్కొనే కష్టాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతుల అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, రావులపాడు గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన కేవినాయుడుని పలువురు ప్రజా ప్రతినిధులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైపాడు లో బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం సెప్టెంబర్ 17



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదిన సంద ర్భంగా బ్లడ్ డోన్షన్ క్యాంపు మైపాడు తూర్పు పాలెంలో మత్స్యకార సెల్ జిల్లా అధ్యక్షులు .గా ంధీ ఆధ్వర్యంలో ఏర్పా టు చేయడం జరిగింది. ఇందుకు ముఖ్య అతి థులుగా మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మొగలయ్య, శరత్, వెంకటశేషయ్య, లలితమ్మ, శ్రీనివాసులు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# మహిళ ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి





## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్రరెడ్డి

పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 17.

"ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం" అనే నినాదంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 02 వరకు పదిహేను రోజుల పాటు నిర్వహిస్తున్నదని, మహిళల ఆరోగ్యంతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి వెల్లడించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రమైన పెళ్ళకూరులో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. 28 మంది పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి రక్తదానం చేశారు. గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు చేపట్టి పౌష్టికాహారం అందజేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం" అనే నినాదంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 02 పదిహేను రోజుల పాటు నిర్వహిస్తున్నదని ఆయన తెలిపారు. యుక్త వయస్సు బాలికలు మరియు మహిళలకు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోషణ అభియాన్, తల్లీబిడ్డల సేవలు, వృద్ధులకు పరీక్షలు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలతో పాటు క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు, బాలికలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు, నాయకులు మురళి, రామకృష్ణారెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంపై ఎంపీ సందేశం.

### ఆరోగ్య శిబిరాలను మహిళలు ఉపయోగించుకోవాలి ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు స్వర్ణ సాగరం

గత పదేళ్లలో దేశంలో ప్రసూతి మరణాలు తగ్గాయి ,మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం,సమాజం ఆరోగ్యంగా ఉంటుంది తల్లి-బిడ్డ పోషకాహారంపై అవగాహన రావాలి గర్భిణులు, బాలింతలు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి,సమాజంగానీ, దేశంగానీ పురోగతి సాధించాలంటే ముందు మన కుటుంబాలలో మహిళలు బాగుండాలన్నారు మహిళల కోసం మన ప్రధాని మోది 'స్వస్థ్ నారి, సశక్త్ పరివార్ అభియాన్' (ఆరోగ్యవంతమైన మహిళ, సాధికార కుటుంబం) అనే దేశవ్యాప్త కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించారన్నారు, అక్టోబర్ 2, గాంధీ జయంతి వరకు జరిగే ఈ కార్యక్రమంలోహామహిళలు, చిన్నారులకు మెరుగైన ఆరోగ్య సేవలు, సంరక్షణపై అవగాహన కల్పిస్తారని , దేశవ్యాప్తంగా నిర్వహించే ఆరోగ్య శిబిరాలలో అనేకహా ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తారని, వీటిని మహిళలంతా ఉపయోగించుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు,ఇందులో భాగంగా హైపర్‌టెన్షన్ మరియు డయాబెటిస్ కోసం స్క్రీనింగ్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కోసం స్క్రీనింగ్, కౌమార బాలికలు మరియు మహిళలకు రక్తహీనత స్క్రీనింగ్ మరియు కౌన్సెలింగ్, క్షయవ్యాధి పరీక్షలు, గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ డిసీజ్ (ఎస్సిడి) స్క్రీనింగ్, ఎస్సిడి కార్డుల పంపిణీ



చేస్తారని ఎంపీ వెల్లడించారు,ఈ ఆరోగ్య శిబిరాల్లో గైనకాలజిస్ట్, కంటి నిపుణుడు, ఈఎన్టి స్పెషలిస్ట్, చర్మవ్యాధి నిపుణుడు, మానసిక వైద్యుడు, దంత వైద్య నిపుణుడు వంటి వారు అందుబాటులో ఉంటారన్నారు. దీనితో పాటు "రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు" కూడా నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా తల్లి-బిడ్డ తీసుకోవాల్సినహాపోషకాహారంపై అవగాహన కల్పిస్తారని మహిళలంతా దీనిలో భాగస్వాములు కావాలని ఎంపీ కోరారు2014 తో పోల్చితే 2021 నాటికి భారతదేశంలో ప్రసూతి మరణాల రేటు (ఎంఎంఆర్) లక్షకు 130 నుండి 93కిహాతగ్గింది. అలాగే, శిశు మరణాల రేటు (ఎన్ఎంఆర్) వెయ్యికిహా26 నుండి లో 19కి తగ్గిందని, ఇది ప్రధాని మోదీహా నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన పురోగతికి నిదర్శనం అన్నారు, ఇప్పుడు గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ తన పుట్టినరోజునే ఈహా 'ఆరోగ్యవంతమైన మహిళ, సాధికార కుటుంబం' కార్యక్రమం ప్రారంభించడం మహిళల సంక్షేమం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్,సెప్టెంబర్ 17 నుంచీ అక్టోబర్ 2 వరకూ జరిగే ఈ కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా ఒక లక్షకు పైగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని, ఏలూరు పార్లమెంట్ పరిధిలో కూడా ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.హామహిళలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలలో రక్తహీనత, పోషకాహార లోపాలను నివారించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమాలు మహిళలకు వరం వంటివని, వీటికి హాజరై, వైద్యులు ఇచ్చే సూచనలను పాటిస్తూ ఆరోగ్యకరమైన కుటుంబం, ఆరోగ్యకరమైన సమాజం దిశగా ముందడుగు వేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు..ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రపంచ వేదికపై భారత్ ను బలమైన దేశంగా నిలబెడుతున్న మోదీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని, కోట్లాదిమందికి స్ఫూర్తినిస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్ళు జీవించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

# ఘనంగా నరేంద్ర మోదీ 75 జన్మదిన వేడుకలు





పూతలపట్టు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 17

పూతలపట్టు మండల కేంద్రంలో బుధవారం పూతలపట్టు మండల బిజెపి అధ్యక్షులు ప్రసాద్ వారి ఆధ్వర్యంలోప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూతలపట్టుఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు,మొదట కేక్ కట్ చేసి మోదీ దీర్ఘాయుష్షు కోసం ఆరోగ్యంగా ఉండాలని దేవుని వేడుకొన్నారు,అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ మాట్లాడుతూ,దేశ అభివృద్ధి దిశగా మోదీ కృషి విశేషమని, ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో గౌరవప్రద స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు,సాధారణ కుటుంబం నుండి అగ్ర స్థానానికి ఎదిగి ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచిన మోదీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు,

మోదీ తీసుకున్న ప్రతి నిర్ణయం దేశ ప్రజల సంక్షేమానికే,పేదల కోసం సంక్షేమ పథకాలు, యువత కోసం అవకాశాలు, అంతర్జాతీయ వేదికపై భారత ప్రతిష్ట పెంచడం ఇవన్నీ ఆయన గొప్ప నాయకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి, ఇటువంటి నాయకుడి పుట్టినరోజును జరుపుకోవడం ప్రతి భారతీయుడి గర్వకారణం అని అన్నారు,అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమశేఖర్ చౌదరి జిల్లా ఉద్యానవన అధ్యక్షులు శంకర్ నాయుడు మండల ఉపాధ్యక్షులు భాస్కర్ మరియు బాలకృష్ణ టిడిపి మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి టిడిపి సీనియర్ నాయకులు గుంటూరు మురళి బిజెపి కార్యకర్తలు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చోడవరం గ్రామంలో ఘనంగా పోలేరమ్మ తల్లి జాతర,





స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చోడవరం గ్రామంలోని వెలసిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, భక్తుల సందోహంతో గ్రామం కళకళలాడింది.జాతర కార్యక్రమానికి హాజరైన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వీరికి తీర్థప్రసాదాలు అందజేశారు.గ్రామస్తులు పూర్వ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు వాసుదేవ నాయుడును ఆత్మీయంగా ఆహ్వానించి సన్మానించారు. పోలేరమ్మ జాతరలో గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రసాదించుకోవాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, సర్పంచి ఎం. వెంకటరమణారెడ్డి, నాయకులు ఎన్. రవీంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఢిల్లీ బాబు, మణి నాయుడు, ఎస్. రవీంద్రారెడ్డి, శివారెడ్డి, వంశి, భాను, జగదీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయి, మహిళలు కలశ యాత్రలు, పురుషులు జాతర ఉత్సవాల నిర్వహణలో చురుకుగా పాల్గొనడం విశేషం.

# ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామి

### ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా వక్తలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం సెప్టెంబర్ 17

మండలంలోనిడేవీస్ పేట గ్రామం లో భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను బిజెపి మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జ్ నాగమణి పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాల నందుస్వచ్ఛ అభియాన్ కార్యక్రమం నిర్వహించి..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ భారత ను ప్రపంచ దేశాల్లోనే మొదటి స్థానంలో నిలుపుతూ ఈ దేశ ఘన తను చాటి చెబుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో,మండల పక్వాడ్లు...నెల్లూరు శ్రీనివాసులు, శివప్రసాద్ , చేవూరు వెంకట్రావు, బూత్ ఇంచార్జ్.అత్తిపాటి శరత్, పాకం లలిత,మహేష్ వెంకటకృష్ణ, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు...

# నిస్వార్థ సేవకుడు కు ఘన సన్మానం.



### గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న బల్లి కిరణ్ కుమార్.

స్వర్ణసాగరం (నాయుడుపేట)సెప్టెంబర్ 17

108 అంబులెన్స్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తూ ప్రతిభ,సామాజిక సేవ వంటి విభాగాలలో విశిష్ట సేవలు అందించి హర్యానా రాష్ట్రానికి చెందిన ఎం.బి.ఆర్ యూనివర్సిటీ(2025 సంవత్సరానికి గాను) ద్వారా ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న బల్లి కిరణ్ కుమార్ కు మంగళవారం ఘన సన్మానం జరిగింది.మంగళవారం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రి ఆవరణలో 104,108 సిబ్బంది తోపాటు పలువురు ప్రముఖులు హర్యానా ఎం బి ఆర్ యూనివర్సిటీ డాక్టరేట్ పొందిన బల్లి కిరణ్ కుమార్ కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు మల్లిశెట్టి శివప్రసాద్ బల్లి కిరణ్ కుమార్ కు శాలువా కప్పి, పూలమాలలు వేసి,ఘనంగా సన్మానించారు.అనంతరం కిరణ్ కుమార్ సహ ఉద్యోగులు ఆయనకు శాలువాలు కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బల్లి కిరణ్ కుమార్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో 104,108 ఉద్యోగ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# డక్కిలి లో అంగ రంగ వైభవంగ నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు

### -ఎస్ ఎస్ ఆర్ నాయుడు



స్వర్ణసాగరం ప్రతినిధి డక్కిలి

మండలకేంద్రమైన డక్కిలి ప్రభుత్వహాస్పిటల్ నందు వెంకటగిరి నియోజకవర్గ బిజేపి కన్వీనర్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో ప్రభుత్వహాస్పిటల్ నందు కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. రోగులను ఆరోగ్యం ఎలావుంది, చికిత్స ఏవిధంగా అందుతుంది అని నాయుడు అడిగి తెలుసుకున్నారు.యీ సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ నాయుడు మాట్లాడుతు 75వ పుట్టినరోజు జరుపుకుంటున్న ప్రధాని నరేంద్ర మోధీ కి శుభాకాంక్షలు తెలియజేసారు, ఆయన నాయకత్వం, కృషితో దేశం గొప్ప లక్ష్యాలను సాధించేలా చేస్తుంన్నారని కొనియాడారు, మరింత ప్రగతి పథంలో ముందుకు నడిపించాలని ఆకా%క్షలు వ్యక్తం చేశారు.యీ కార్యక్రమం లో మండలం బిజేపికార్యకర్తలు, నాయకులు, అధ్యక్షులు, సెక్రటరీలు, అభిమానులు పాల్గొన్నారు.

# విధ్యార్ధుల అవస్థలు

ఏర్పేడు-స్వర్ణసాగరం:-




ఏర్పేడులో అర్టీసీ బస్సులు సమయానికి బస్సులు రాక వచ్చిన ఫ్రీ బస్సు ఎఫెక్ట్తో బస్సులు ఆపకుండా వెళ్ళిపోతున్నాయి దీంతో విద్యార్థిని విద్యార్థులు సమయానికి స్కూల్ కి వెళ్లలేక చాలా అవస్థలు పడుతున్నారు .దీనిపై సంబంధిత అధికారులు నాయకులు చోరవ తీసుకుని విద్యార్థిని విద్యార్థులకు సమయానికి బస్సులు నిలిపేలా సారవ తీసుకోవాలని విద్యార్థులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# పెద్ద కన్నలి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం,

స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ ఆటల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు మండల విద్యాశాఖ అధికారి భారతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ భారతి మాట్లాడుతూ :–"క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా, మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయి. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి క్రీడల ప్రాధాన్యం ఎంతో ఉంది. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ఎదగాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి" అని పేర్కొన్నారు. మండలంలోని తొట్టంబేడు, బోనుపల్లి, పెద్ద కనపర్తి, పిలమేడు , ఈఎస్ పాల్యం, గుండెలుగుంట, పెద్ద కన్నలి పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థుల కోసం కోకో, కబడ్డీ, చెస్, యోగ, బ్యాడ్మింటన్ తదితర క్రీడలను నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం క్రీడాకారుల హర్షధ్వనులతో మార్మోగింది. పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థి విజయం సాధించేందుకు కృషి చేస్తూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు.



ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లత, వ్యాయామ ఉపాధ్యాయులు కందాటి శివరంజని, నిర్మల, తేజ, రమేష్ రెడ్డి, హేమకుమార్, ఆనంద్ బాబు, చంగల్ రాయలు, పవన్, సురేష్ పాల్గొని విద్యార్థులకు ఉత్సాహాన్ని కలిగించారు.
అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, క్రీడాకారులు మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమానికి హాజరై క్రీడలకు ప్రోత్సాహం అందించారు. మొత్తం మీద పెద్ద కన్నలి పాఠశాలలో నిర్వహించిన ఈ మండల స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.

## జొన్నవాడ కామాక్షి తాయి కి బంగారు గాజులు..



కోవూరు, స్వర్ణ సాగరం, సెప్టెంబర్17:

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జొన్నవాడ వాస్తవ్యులు శ్రీ కందికట్టు బాలకిరణ్ శ్రీమతి కవిత గార్లు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సుమారు 27 గ్రాములు విలువైన బంగారు గాజులు భక్తి తో సహాయ కమీషనరు మరియు

కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాత గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బంగారుపాళ్యం పి హెచ్ సి లో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.సెప్టెంబర్ 17

బంగారుపాళ్యం మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శిరీష మాట్లాడుతూ.. ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ లో భాగంగా స్త్రీ ఎంత ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా పటిష్టంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం 15 రోజులపాటు అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహించబడుతుందని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం స్త్రీలకు, గర్భిణీలకు,క్యాన్సర్ స్క్రీనింగ్ పి ఎం ఎం ఈ వై,గర్భవతులకు స్కానింగ్, ఎన్సిపి కార్డ్స్, బిపి షుగర్ వంటి పరీక్షలు ఈ క్యాంపు నందు నిర్వహించబడునని తెలిపారు.ఈ సదా అవకాశాన్ని మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ శిరీష తెలిపారు.జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకోసం అనేక సమక్షేమపథకాలు ప్రవేశపెట్టారని నారా లోకేష్ స్థానిక ఆరోగ్య కేంద్రం లో డయాలసిస్ ప్రారంభించారాని అన్నారు హాస్పిటల్ కమిటీ చైర్మన్ సూరినాయుడు మాట్లాడుతూ నిరుపేదలు ఎంతో మంది ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారని ప్రతిఒక్కరిని బాగా చూసి సరైన మందులు అందించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, తెలుగుదేశం పార్టీ మండల జనరల్ సెక్రెటరీ జనార్ధన్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు,మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు,ఎన్ పీ రాధాకృష్ణ,మాధవ నాయుడు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాల మండలంలో నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు

గుడిపాల స్వర్ణ సాగరం సెప్టెంబర్ 17



గుడిపాల మండలంలోని మన ప్రియతమ భారత ప్రధాని నరెంద్రమోదీ గారి 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బండి సోమనాథ్ గారి అధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించ బడినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొల్ల చిట్టి బాబు గారు మండల అధ్యక్షురాలు రమా గారు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు దేవా నందిమాదవ్ శేఖర్ సుబాష్ , కోటచిట్టి బాబు,ఏళుమలై,రవి,చంద్రా,నాట్టామై పెరుమాళ్, సుధాకర్ నాయుడు,ఆనంద్,బాషా, మస్తాన్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిద్రపోతున్న వ్యక్తిని లేపి మరీ గొడ్డును బాదినట్లు బాదిన వ్యక్తులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడికి న్యాయం జరిగేన



స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి సెప్టెంబర్ 17:-

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలంలోని తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ మీడియాకు వెల్లడించిన వివరాల మేరకు మంగళవారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బాలేపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి వారి అనుచరులు కొంతమంది నన్ను నిద్ర లేపి మాట్లాడే పని ఉందని తీసుకెళ్లి ఇష్టానుసారం గోడ్డును బాదినట్లు బాధి, ఒంటిపైన వాతలు పడేలా పైపుతో దాడి చేసినట్లు వాపోయాడు. అకారణంగా ఎందుకు నన్ను కొడుతున్నారని ప్రశ్నించగా నానా దుర్భసలాడుతూ మరోసారి మూకుమ్మడిగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయాలకు వైద్యం చేయించుకున్నారు. నన్ను బాదినట్టు మరెవరినైనా బాధి ఉంటే వాళ్ళు బతికుండే వాళ్ళు కాదు. ఘటనపై బైరెడ్డిపల్లి మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాము, మేస్త్రి పని చేసుకుంటూ బతుకుతున్న నన్ను అకారణంగా కొట్టి ఊర్లో తలెత్తుకొని చేయడం బాధించింది. దయచేసి నన్ను కొట్టిన వ్యక్తులపై కేసు నమోదు చేసి మరెవరికి ఇలాంటి ఘటనలు తావు లేకుండా న్యాయం చేయాల్సిందిగా కోరాడు.

## ఘనంగా బైరెడ్డిపల్లి లో ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి సెప్టెంబర్ 17 :-



చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు భజరంగ్ దళ్ సభ్యులు ఆధ్వర్యంలో బుధువారం ఘనంగా నిర్వహించారు. జౌక్ పాళ్యంలో మోదీ అభిమానులు బాణా సంచా పేల్చుతూ,కేక్ కట్ చేసి అభిమానుల నడుమ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటల తోనే సంపూర్ణ ఆరోగ్యం ఆనందం



వి.కోట స్వర్ణ సాగరం సెప్టెంబర్ 17:

చిత్తూరు జిల్లా వి కోట మండలం జడ్పీ హైస్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా రెండవ రోజు వాలీబాల్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల నందు మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.జడ్పీ హైస్కూల్ మైదానం నందు జూనియర్, సీనియర్ బాలబాలికలకు వేరువేరుగా వాలీబాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులను డివిజన్ స్థాయికి ఎంపిక కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కో అప్డేట్ నెంబర్ జి ఎం ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ఎంసి చైర్ పర్సన్ మరియు హెడ్మాస్టర్ ప్రధానోపాధ్యాయులు వ్యాయామ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతో పాటు ఆటలు ముఖ్యమని ఆటల ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొదతాయని ఉద్యోగ అవకాశములు కల్పించుకోవచ్చని అని ప్రస్తావించారు. ఆటల ద్వారా భవిష్యత్తులో దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రజలు , గ్రామ సర్పంచులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

### ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

ఐరాల, సెప్టెంబర్ 17 స్వర్ణ సాగరం



ఐరాల,ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమో హన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే మురళీమోహన్ కార్యాల యంలో ఐరాల మండలం, వినాయకపురం గ్రామానికి చెందిన లబ్ధిదారుడు చంద్రగిరితేజాకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 81,797 చెక్కును ఎమ్మెల్యే మురళీమోహన్ అందజేశారు. సీఎం సహాయ నిధి చెక్కు అందుకున్న చంద్రగిరితేజా సీఎం కి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో–ఆర్డినేటర్ గిరిధర్ బాబు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లి ఎంపీడీఓగా బాధ్యత తీసుకొన్న ఆర్. చంద్రశేఖర్ రెడ్డి



బైరెడ్డిపల్లి స్వర్ణసాగరం సెప్టెంబర్17:-

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండల ఎంపీడీఓ గా ఆర్ చంద్రశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన బుధువారం పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల సహకారంతో బైరెడ్డిపల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కడప జిల్లాలోని వి ఎన్ ఆర్ పల్లి లో 4 సంవత్సరాలు ఏ ఓ గా ఉన్న సమయంలోనే పదోన్నత లభించడంతో ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించారు.నేడు కడప జిల్లా నుండి చిత్తూరు జిల్లా కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మండల తెదేపా అధ్యక్షులు బి ఎం రాధకిషోర్ గౌడు ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఆరోగ్యకరమైన శిశువే ఆరోగ్యవంతమైన దేశానికి పునాది

### సి డి పి ఓ సరోజిని

కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 17



ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో శిశు మరియు చిన్న పిల్లల పోషకాహారం అత్యంత కీలకమని సి డి పి ఓ సరోజిని పేర్కొన్నారు.బుధవారం 8వ రాష్ట్రీ య పోషణ్ మాసం సందర్భంగా కనిగిరి పట్టణంలోని పాతురు అంగన్వాడీ కేంద్రం నందు శిశు మరియు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే అందించడం, ఆ తరువాత పోషకాహారంతో కూడిన అనుబంధ ఆహారం ప్రారంభించడం చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తుందని వారు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో తల్లిదండ్రులకు, సంరక్షకులకు శిశు, చిన్నపిల్లల కోసం అనుసరించాల్సిన ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత, సకాలంలో టీకాలు, మరియు రోగనిరోధక శక్తిని పెంచే ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ముఖ్యంగా పప్పులు, పండ్లు, ఆకుకూరలు, గుడ్లు, పాలు వంటి పదార్థాలను పిల్లల ఆహారంలో చేర్చాలని నిపుణులు సూచించారు.పిల్లలకు ప్యాకెట్ ఫుడ్, జంక్ ఫుడ్, ఎక్కువ చక్కెర ఉన్న పదార్థాల వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెరియర్ ఇవి రామస్వామి నాయకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన బీఎస్పీ

స్వర్ణ సాగరం డోర్నకల్ సెప్టెంబర్ 17

డోర్నకల్ మండలంలో బుధవారం బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు గుద్దేటి మనోజ్ అధ్యక్షతన సామాజిక న్యాయానికి ప్రాతిపదికగా నిలిచిన మహనీయుడు పెరియర్ ఇవి రామస్వామి నాయకర్ 146వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాద్ జిల్లా ఇంచార్జ్ ఎల్. విజయ్ కాంత్ పాల్గొని పెరియర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎల్.విజయ్ కాంత్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక న్యాయానికి, సమానత్వానికి మార్గదర్శకుడైన పెరియర్ ఇవి రామస్వామి నాయకర్ అని కొనియాడారు. ఆయన జీవితాంతం కుల వివక్షకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, విద్య, స్వాభిమానం, శాస్త్రీయ దృక్పథానికి గొప్ప సేవలు చేశారు. పెరియర్ రామస్వామి నాయకర్ తమిళనాడులో జన్మించి, సామాజిక అసమానతలను చూశాక వాటిని నిర్మూలించేందుకు ఉద్యమాలు ప్రారంభించారని తెలిపారు.. భారత సమాజాన్ని ఆధునికంగా మార్చాలంటే, మనసులోని భయం, అంధ విశ్వాసాలు తొలగి, సమానత్వంపై ఆధారపడిన జీవితం అవసరమని ఆయన నమ్మారు. ముఖ్యంగా కుల ఆధారంగా జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా, ప్రజలకు విద్యను అందించి, స్వయం నిర్ణయం తీసుకునేలా ప్రోత్సహించారని,స్త్రీలకు సమాన హక్కులు కల్పించడానికి కూడా ఆయన ముందున్నారని చెప్పారు. వివాహంలో ఎంపిక చేసుకునే స్వేచ్ఛ, విధవలకు పెళ్లి చేసుకునే హక్కు వంటి అంశాలపై చురుకుగా ప్రచారం చేశారన్నరు. సమాజ అభివృద్ధికి శాస్త్రీయ దృక్పథం ఎంతో ముఖ్యమని, అతని ఆదర్శాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా ఉన్నాయన్నారు.సమానత్వాన్ని పెంచడం, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం, కుల వివక్షను తుడిచిపెట్టడం కోసం ఆయన చేసిన కృషిని మనం జయంతి రోజున గుర్తు చేసుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు



నడవాలని అన్నారు. కార్యక్రమంలో డిఎస్పి పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బందల కిరణ్ కుమార్, నియోజకవర్గ నాయకులు కోండ్రు అరుణ్, వీరస్వామి బొట్ల ప్రవీణ్ బోట్ల వినోద్, కూరాకుల మల్లేష్, మాలోత్ హుస్సేన్ నాయక్, భారత్ మహేష్, దారావత్ బిక్కు నాయక్, వసుకుల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్

హను-మాన్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న తేజ సజ్జ 'మిరాయ్' మూవీతో మరో బ్లాక్‌బస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. తేజ ప్రధాన పాత్రలో నటించిన మిరామ్ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. రితికా నాయక్ హీరోయిన్‌గా యాక్ట్ చేయగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్‌నిర్మించిన ఈ మూవీకి హరి గౌర సంగీతం అందించాడు. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఐదు రోజుల్లోనే సెంచరీ కొట్టేసింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. మిరాయ్ రూ.100 కోట్లు కొల్లగొట్టిందంటూ పోస్టర్ రిలీజ్ చేసింది. టికెట్ రేట్లు పెంచకుండానే మిరాయ్ ఈ రేంజ్‌లో వసూళ్లు రాబట్టడం విశేషం! గొప్ప మనసుతో సినిమాకు బ్రహ్మరథం పట్టిన ప్రేక్షకులకు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు మనోజ్ కృతజ్ఞతలు తెలిపాడు. ఇది మంచి సినిమా సాధించిన విజయం అని అభివర్ణించాడు.



# హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనీకి బాలీవుడ్ బంపర్ ఆఫర్.. రూ.530 కోట్లతో భారీ డీల్!

హాలీవుడ్ స్టార్ నటి సిడ్నీ స్వీనీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇండియాకు చెందిన ఒక అగ్ర నిర్మాణ సంస్థ భారతీయ చిత్రంలో నటించడానికి ఆమెకు ఏకంగా రూ.530 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే భారత సినీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలవనుంది. ఈ సినిమాలో సిడ్నీ ఒక యువ అమెరికన్ స్టార్ పాత్రలో కనిపించనుందని ఆమె ఒక భారతీయ సెలబ్రిటీతో ప్రేమలో పడుతుందని కథనం చెబుతోంది. సినిమా షూటింగ్ 2026 ప్రారంభంలో న్యూయార్క్, పారిస్, లండన్, దుబాయ్‌లతో సహా పలు అంతర్జాతీయ నగరాల్లో జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సిడ్నీ మొదట ఆశ్చర్యపోయినా ప్రాజెక్ట్ ఆమెకు ఆసక్తికరంగా ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అయితే, ఈ వార్తలపై సిడ్నీ స్వీనీ లేదా ఆ నిర్మాణ సంస్థ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. కాబట్టి, ఇది కేవలం ఊహాగానాలేనా లేక నిజంగానే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుందా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.



# ఊహించని సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుజిత్ కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఓజీ'. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ విలన్ పాత్రలో కనిపించనుండగా..పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. డీవీవీ దానయ్య నిర్మిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన ప్రియాంక మోహన్ ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఆసక్తికర కామెంట్స్ చేసింది."పవన్ కళ్యాణ్ గారు చాలా కష్టపడతారు. ఆయన ఒక రోజు ముందుగానే ఆ సన్నివేశానికి సిద్ధమై, దర్శకుడు, నటులను కలిసి, దానిని మరింత మెరుగుపరిచేందుకు చర్చిస్తారు. పలు సన్నివేశాలను మరింత అందంగా తీర్చిదిద్దారు. నేను 'సువ్వి సువ్వి' పాటలో మాత్రమే ఉన్నాను. సినిమాలో నాకు వేరే పాటలు లేవు. ఎందుకంటే 'ఓజీ' మొత్తం యాక్షన్ సీన్స్‌తో నిండి ఉంది. నేను ఈ సినిమా చూడలేదు. నాకు మొదటి రోజే పవన్ కళ్యాణ్ గారి అభిమానులతో చూడటం ఇష్టం. ఎవరో అన్నారు, సంధ్యా థియేటర్‌లో బాగుంటుందని వీలైతే ఈ స్క్రీన్‌లో మూవీ చూడాలని అనుకుంటున్నాను. అలాగే నాకు ఇమ్రాన్ హాష్మీ గారితో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. దాని గురించి ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు. ఆ సర్ప్రైజ్ సెప్టెంబర్ 25న థియేటర్లలో చూడండి. చివరగా నేను ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను.. గత కొద్ది కాలంగా కొందరు డబ్బులిచ్చి మరీ నాపై ట్రోల్స్ చేపిస్తున్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో నెగెటివిటీని ప్రచారం చేస్తున్నారు.

# 'ఈగల్-2' ఉందంటున్న నిర్మాత



ఒక ఫ్లాప్ సినిమాకు ఎవ్వరైనా సీక్వెల్ తీయాలని అనుకుంటారా? రెండు భాగాలుగా తీయాలనుకున్న సినిమాకు కొంత షూటింగ్ చేసి ఉంటే ఆలోచిస్తారేమో కానీ.. అలా కాని పక్షంలో అయితే మాత్రం సీక్వెల్ చర్చే ఉండదు. కానీ పీపుల్ మీడియా అధినేత టి.జి.విశ్వప్రసాద్ మాత్రం తన బేనర్లో వచ్చిన ఒక ఫ్లాప్ చిత్రానికి సీక్వెల్ చేయాలనుకుంటున్నారు. ఆ చిత్రమే.. ఈగల్. రవితేజ హీరోగా యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఈ చిత్రం గత ఏడాది ఫిబ్రవరిలో భారీ అంచనాల మధ్య రిలీజై నిరాశపరిచింది.ప్రోమోలు చూసి ఏదో ఊహించుకున్న ప్రేక్షకులకు ఈ సినిమా పెద్ద షాకే ఇచ్చింది. వీకెండ్లో కూడా సరిగా నిలబడలేకపోయిన ఈ చిత్రం.. తర్వాత పూర్తిగా చల్లబడిపోయింది. ఐతే సినిమా సరిగా ఆడకపోయి ఉండొచ్చు కానీ.. కంటెంట్ పరంగా ఇది తీసి పడేసే సినిమా కాదని అంటున్నారు విశ్వప్రసాద్. ఈగల్-2 తీయడంపై సీరియస్‌గానే ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్తీక్ ఈ సినిమాను బాగానే తీసినా.. పొజిషనింగ్ సరిగా లేదని.. స్క్రీన్ ప్లేలో కొంచెం మార్పులు ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈగల్ క్లైమాక్స్ వన్ ఆఫ్ ద బెస్ట్ అని.. ఆ విషయంలో రెండో మాట లేదని ఆయనన్నారు. అందుకే సీక్వెల్ తీయడం గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. థియేటర్లలో ఈ సినిమా ఉన్నంతలో బాగానే ఆడిందని.. అమ్మిన రేట్లతో పోలిస్తే నాలుగైదు కోట్ల నష్టమే వచ్చిందని ఆయన చెప్పారు.

# 'ప్రేమకు నమస్కారం' అంటున్న షణ్ముఖ్ జశ్వంత్




యూఇన్‌ఫ్లూయెన్సర్‌గా యూట్యూబ్‌లో సెన్సేషన్ సృష్టించిన వారు ఇప్పుడు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తూ.. సక్సెస్ అందుకుంటున్నారు. ఇప్పుడు ఈ లిస్ట్‌లో మరో ఇన్‌ఫ్లూయెన్సర్ జాయిన్ అయ్యాడు. యూబ్యూడ్ సన్సేషన్ షణ్ముఖ్ జస్వంత్ హీరోగా ఓ కొత్త మూవీని ప్రకటించాడు. ఈ చిత్రానికి వి. భీమ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. ఏబీ సినిమాస్ పతాకంపై అనిల్ కుమార్ రవడ, భార్గవ్ మన్నె నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. 'ప్రేమకు నమస్కారం' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీలో ఉల్క గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివాజీ, భూమిక కీలకపాత్రల్లో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ విషయానికి వస్తే.. ఇదొక యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తుంది. లవ్ ఫెయిల్యూర్స్.. లవ్ బ్రేకప్ అయిన వాళ్లంతా ఒక దగ్గర చేరి మాట్లాడుకుంటున్న సంభాషణలు, వాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్ తమకు ఎలా హ్యాండ్ ఇచ్చారు అని చెప్పుకునే ఫన్నీ బాధలు అన్ని ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి. ఇక ఫైనల్‌గా షణ్ముఖ్ ఇది పాన్ ఇండియా ప్రేమ ప్రాబ్లమ్ అని చెప్పడం, మీరు అమ్మాయి దక్కలేదని మందుకు, సిగరెట్లకు ఖర్చు పెట్టే డబ్బులతో కైలాసగిరి దగ్గర ల్యాండ్‌తో పాటు కారు కొనుక్కోవచ్చు అని చెప్పే సంభాషణలు నేటి యూత్‌కు, వాళ్ల ప్రేమకు ఎంతో కనెక్ట్ అవుతాయి. టోటల్‌గా ప్రేమకు నమస్కారం అనే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో.. సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతూ యూత్‌ను ఆకట్టుకుంటుంది.